జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
సోమవారం, డిసెంబర్ 22, 2025 పేజీలు: 8

# రాజీ మార్గమే-రాజ మార్గం

## -లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం
## -ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి డి.రమాకాంత్




నాగర్ కర్నూల్ : డిసెంబర్ 21ప్రజా జ్యోతి

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో ఆదివారం నాలుగవ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ మరియు చైర్మన్ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.రమాకాంత్ హాజరై మాట్లాడుతూ

ఈ రోజు నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని కోర్టు ప్రాంగణాల్లో లోక్అదాలత్ నిర్వహించడం జరిగిందని ఈ లోక్ అదాలత్ లో భూతగాదా కేసులు,రాజీ చేసుకోదగిన క్రిమినల్ కేసులు,చెక్ బౌన్స్ కేసులు,కుటుంబ కేసులు,మోటారు వాహనాల ఆక్సిడెంట్ కేసులు,బ్యాంకు కేసులు తదితర పెండింగ్ కేసులను పరిష్కరించడం

-మిగతా 2లో..

### వేముల ఘటన బాధిత కుటుంబానికి ప్రభుత్వ అండ

# కలెక్టర్ హామీ



- అత్యాచార ఘటనలో మృతి చెందిన దళిత యువతి కుటుంబాన్ని పరామర్శించిన కలెక్టర్ విజయేందిర బోయి, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

2లో

### ఉపాధ్యాయుల సంక్షేమానికి టిఎస్ యుటిఎఫ్ చేస్తున్న కృషి

# శ్లాఘనీయం

మరణించిన ఉపాధ్యాయుడి కుటుంబానికి
ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుంది
తెలంగాణ పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

2లో




### నూతన సంవత్సర వేడుకల్లో

# క్రమశిక్షణ తప్పనిసరి

- ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం : జిల్లా ఎస్పీ జానకి



మహబూబ్‌నగర్ డిసెంబర్ 21
( ప్రజా జ్యోతి బ్యూరో )

డిసెంబర్ 31, 2025 అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకల సందరరేగా మహబూబ్ నగర్ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. నూతన సంవత్సరాన్ని ఆనందంగా స్వాగతించుకోవడం ప్రతి ఒక్కరి హక్కేనని, అయితే ఆ ఆనందం ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉండకూడదని ఆమె స్పష్టం




-మిగతా 2లో..

# రాజీ మార్గమే-రాజ మార్గం

జరిగిందని,రాజీ మార్గమే రాజ మార్గమనిలోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారంతో అప్పీల్ లేని తీర్పును పొంది సమయాన్ని,డబ్బును ఆదా చేసుకోవచ్చని లోక్ అదాలత్లో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా ఇరువర్గాలు సుఖ సంతోషాలతో జీవించవచ్చని అఅన్నారు. అనంతరం స్పెషల్ జడ్జ్ ఫర్ పోక్సో కోర్ట్ నసీమ్ సుల్తానా మాట్లాడుతూ కక్షి దారులు పగలు ప్రతీకారాలు పెంచుకోకుండా ఇరువర్గాలు రాజీ చేసుకోవడంతో సంబంధాలు బలపడతాయనిఅన్నారు.ఏ.శ్రీదేవి సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరగకుండా లోక్అదాలత్ అనేది కేసులు త్వరగా పరిష్కరించుకోవడానికి గొప్ప అవకాశమని అన్నారు.నేటి లోక్అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా 32,449 కేసులు పరిష్కారం అయ్యాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్. శ్రీనిధి సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికాంత్ రావు, బార్ అసోసియేషన్ సెక్రెటరీ మధుసూదన్ రావ్, డి.ఎస్.పి శ్రీనివాసులు,కక్షిదారులు,సీనియర్, జూనియర్ న్యాయవాదులు,పత్రికా సోదరులు పాల్గొన్నారు.

## వేముల ఘటన బాధిత కుటుంబానికి ప్రభుత్వ అండ

# కలెక్టర్ హామీ

మహబూబ్నగర్ డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో ) దేవరకద్ర నియోజకవర్గం మూసాపేట మండలం వేముల గ్రామంలో ఈ నెల 17న జరిగిన అత్యాచార ఘటనలో మృతి చెందిన దళిత యువతి కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డితో కలిసి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ, వేముల ఘటనపై ప్రభుత్వం అత్యంత సీరియస్గా స్పందిస్తున్నదని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం పరంగా అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి రావలసిన న్యాయసమ్మత పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుటుంబ సభ్యులు కోరుకుంటే యువతి సోదరుడికి గురుకుల పాఠశాలలో ప్రవేశం కల్పిస్తామని వెల్లడించారు.
బాధిత కుటుంబానికి మూడు నెలలకు సరిపడ నిత్యావసర సరుకులను తహశీల్దార్ ద్వారా అందజేశారు.
ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ఘటన విషయం తెలిసిన వెంటనే అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు డిసెంబర్ 18న ఎఫ్ఐఆర్ నమోదు చేసి, అదే రోజున నిందితుడిని అరెస్టు చేసినట్లు చెప్పారు. నిందితుడిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే వ్యక్తిగతంగా రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, ప్రైవేట్ సంస్థలో యువతి తల్లికి ఉద్యోగం, తమ్ముడికి ప్రభుత్వ రెసిడెన్షియల్ హాస్టల్లో సీటు కల్పించేందుకు ప్రభుత్వం పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోస్టుమార్టం నివేదిక ఈరోజు అందనుందని, దాని ఆధారంగా తదుపరి చర్యలు పోలీస్ శాఖ తీసుకుంటుందని పేర్కొన్నారు.బాధిత కుటుంబానికి వ్యక్తిగతంగా, ప్రభుత్వ పరంగా ఎల్లవేళలా అండగా ఉంటామని కలెక్టర్, ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఆర్డీఓ నవీన్, తహశీల్దార్ రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో

# క్రమశిక్షణ తప్పనిసరి

చేశారు. జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనుమతి లేని వేడుకలు, ర్యాలీలపై నిషేధంనూతన సంవత్సర వేడుకల పేరుతో జిల్లాలోని ప్రధాన కూడళ్లలో కేకులు కట్ చేయడం, బైక్ ర్యాలీలు నిర్వహించడం, అనుమతి లేకుండా పార్టీలను ఏర్పాటు చేయడం, డీజేలు మరియు భారీ సౌండ్ బాక్సులతో శబ్ద కాలుష్యం సృష్టించడం వంటి చర్యలు చట్టరీత్యా నిషేధించబడినవని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన పోలీస్ చర్యలతో పాటు చట్టపరమైన శిక్షలు విధిస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.జిల్లా ప్రజలందరూ నూతన సంవత్సరాన్ని తమ ఇండ్లలోనే కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవంగా, శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా పోలీసుల తరఫున విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై తగిన పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. ప్రజల క్షేమమే పోలీసుల ప్రధాన ధ్యేయమని, యువత క్షేమమే సమాజ భవిష్యత్తని భావించి ఈ సూచనలు జారీ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ జానకి తెలిపారు. నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, భద్రతతో ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు.

## ఉపాధ్యాయుల సంక్షేమానికి టిఎస్ యుటిఎఫ్ చేస్తున్న కృషి శ్లాఘనీయం

**కొల్లాపూర్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి**

మునిసిపల్ పట్టణ కేంద్రం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ పెరడక్షన్.ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్నట్లుగా టిఎస్ యుటిఎఫ్ సభ్యులు గా ఉన్న ఉపాధ్యాయులు ఎవరైనా అకాల మరణం చెందితే వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు టిఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి పక్షాన ?600000 ఆరు లక్షల రూపాయలు అందించడం అనేది నిజంగా ఒక గొప్ప సేవాభావం అని అట్టి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడానికి వారి సంక్షేమానికి నిబద్ధతతో పాటుపడుతున్న టిఎస్ యుటిఎఫ్ కృషి ఎంతో శ్లాఘనీయం అని రాష్ట్ర పర్యాటక మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృషా?రావు అని వారు కొనియాడారు.ఇటీవల కోడేరు మండలం లో ఎస్జీటి ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న మిద్దె కేశవులు అకాల మరణం చెందటంతో నిబంధనల మేరకు వారి కుటుంబ సభ్యులకు టిఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి ద్వారా ?600000 ఆరు లక్షల రూపాయలు చెక్కు అందజేయుటకు టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్ కృష? అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పర్యాటక మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష?రావు మాట్లాడుతూ. కేశవులు కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని వారికి రావలసిన అన్ని ఆర్థిక బెనిఫిట్స్ ను త్వరగా అందేలా చూస్తానని కేశవులు కుటుంబ సభ్యులలో ఒకరికి నిబంధనల మేరకు కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించేలా పూర్తి బాధ్యత తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మరియు కుటుంబ సంక్షేమ నిధి రాష్ట్ర చైర్మన్ ఎం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టిఎస్ యుటిఎఫ్ సభ్యులు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడానికి టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో కుటుంబ సంక్షేమ నిధి అనే పథకాన్ని రూపొందించి వారి కుటుంబాలకు చేయూత అందిస్తున్నామని ఇప్పటికీ రాష్ట్రంలో 52 మంది ఉపాధ్యాయులు మరణిస్తే వారి కుటుంబాలకు 3 కోట్లు రూపాయలు టిఎస్ యుటిఎఫ్ సభ్యుల నుండి విరాళాలు సేకరించి అందజేశామని వివరించారు.ఉపాధ్యాయ ఉద్యోగుల పెన్షన్ మరియు సంక్షేమం పాలిట శాపంగా పరిణమించిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేసి సామాజిక ఆర్థిక భద్రత ను కలిగించే పాత పెన్షన్ విధానాన్ని తిరిగి పునరుద్ధరించాలని పెండింగ్ డిఏలు తక్షణమే చెల్లించాలని తెలంగాణ రాష్ట్రంలో రెండవ పిఆర్సీ నివేదికను వెంటనే బహిర్గతం చేసి కొత్త పేస్కేళ్లను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యం శ్రీధర్ శర్మ రాష్ట్ర కుటుంబ సంక్షేమ నిధి బోర్డు ఆఫ్ డైరెక్టర్ ఎ చిన్నయ్య జిల్లా ఉపాధ్యక్షుడు సి తిరుపతయ్య ఉపాధ్యక్షురాలు ఎం రమాదేవి జిల్లా కోశాధికారి జె బాల్ రాజ్ జిల్లా కార్యదర్శులు ఎన్ నెహ్రూ ప్రసాద్ పి మహేష్ బాబు కె శంకర్ ఆర్ లక్ష్మణ్ సీనియర్ నాయకులు జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి నారాయణ ఎఫ్ డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎండి రబ్బానీ పాషా కొల్లాపూర్ డివిజన్ లోని నాలుగు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేణుమాధవ్ గౌడ్ కురుమయ్య రాజేష్ కుమారస్వామి వి మహేష్ నవీన్ గౌస్ పాషా డి మల్లయ్య మరియు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఆర్.కృష?
అధ్యక్షుడు.డా.యం.శ్రీధర్ శర్మ.ప్రధాన కార్యదర్శి

## ఆత్మ రక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలి...

**డీసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్**

**ఉత్సాహంగా కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు**

మహబూబ్నగర్ డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )
ఆత్మ రక్షణ కోసం విద్యార్థులు కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అల్మాస్ ఫంక్షన్ హాల్ లో డ్రాగన్ షోటో కాన్ కరాటే దూ స్పోర్ట్స్ జిల్లా అధ్యక్షులు మాస్టర్ ఎస్ కే మోసిన్ ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ ప్రస్తుతం కరాటే మార్షల్ ఆర్ట్స్ కు ఎంతో ప్రాధాన్యత ఏర్పడింది అన్నారు. చిన్నారులు కరాటే శిక్షణ తీసుకొనేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. కరాటే మార్షల్ ఆర్ట్స్ లో ప్రతిభ చాటాలని కోరారు. బెల్టు గ్రేడింగ్ పరీక్షల్లో దాదాపు 450 మంది విద్యార్థులు పాల్గొనగా బెల్టులు సాధించినట్లు మాస్టర్ మోసిన్ తెలిపారు. వైట్ బెల్ట్ 200, ఎల్లో 70, గ్రీన్ 25, ఆరెంజ్ 35, బ్లూ 25, బ్లాక్ బెల్ట్ 12, మెరూన్ 45 బెల్ట్ లు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, ఫయాజ్, ఇమ్రాన్ , డ్రాగన్ షోటోకాన్ ఫౌండర్ ఆల్ ఇండియా చీఫ్ సాలాం బిన్ ఉమర్, జాయింట్ సెక్రెటరీ అంజన్ ప్రసాద్, ఎగ్జామినర్ అమ్రేష్, హైదరాబాద్ అధ్యక్షులు ఫయాం, కరాటే మాస్టర్లు ఎస్ కే మోసిన్, శేఖర్, అభిలాష్, రాకేష్, రాహుల్, యాసిన్, ఫలక్ , గాయత్రి, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు ఆపన్నహస్తం...

మహబూబ్నగర్ డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )
రెడ్ క్రాస్ సౌజన్యంతో మెట్టుగడ్డ, బాలసదనంలో అనాథ బాలికలకు లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ,సీనియర్ సివిల్ జడ్జ్ ఇందిర దుప్పట్లు, బకెట్ లు పంపిణీ చేశారు.ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పిల్లలందరు బాగా చదువుకొని తమ కాళ్ళమీద తాము నిలబడవలెనని సూచించారు. వారికి ఏ అవసరం వచ్చినా తన దృష్టికి తీసుకురావలెనని తెలిపారు. అలాగే బలహీనంగా ఉన్న పిల్లలకు మెడికల్ చెకప్, డెంటల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని బాలసదనం సూపరింటెండెంట్ అస్మత్ ఫాతిమా కు సూచించారు.
ఈ కార్యక్రమాన్ని రెడ్ క్రాస్ చైర్మన్, ఎల్.ఎన్. ఏ నటరాజ్ సమన్వయంతో నిర్వహించారు.

## 27న ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఉమ్మడి జిల్లా అర్చకుల సమావేశం...

మహబూబ్నగర్ డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం సింహగిరిలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మండపంలో ఈనెల 27వ తేదీన ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఉమ్మడి జిల్లా అర్చకుల సమావేశం ఉంటుందని ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జి రవి కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్ ,నారాయణపేట, వనపర్తి, నాగర్ కర్నూల్, జోగులాంబ జిల్లాల కార్యవర్గ సభ్యులతో సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ సమక్షములో ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు సమావేశం ఉంటుందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని ఆయా మండలాల ధూపదీప నైవేద్య అర్చకులు ఉదయం 11 గంటల లోపు మహబూబ్ నగర్ లోని లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణమండపంకు చేరుకోవాలని ఆయన కోరారు. సమావేశం అనంతరం అక్కడి నుంచి రాష్ట్ర అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవశర్మ ఆధ్వర్యంలో అర్చక చైతన్య యాత్ర అసిస్టెంట్ కమిషనర్ ఎండోమెంట్ ఆఫీస్ వరకు ర్యాలీ ఉంటుందని తెలిపారు. అనంతరం అసిస్టెంట్ కమిషనర్ తో అర్చకుల ఉద్యోగ భద్రత గురించి, గుర్తింపు కార్డులు, వివిధ అంశాల తో పాటు మిగతా సమస్యల పై చర్చించడం జరుగుతుందని తెలిపారు.

# జర్నలిస్టుల మీద విద్యార్థి సంఘాల నాయకుల మీద కేసులు ఎత్తివేయాలి

## PYL జిల్లా అధ్యక్షులు ప్రతాప్ ,ప్రధాన కార్యదర్శి సిద్ధు




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 21( ప్రజా జ్యోతి)** నారాయణపేట జిల్లా కేంద్రంలో విద్యార్థుల బస్సుల కోసం ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకుల మీద, వార్తలు కవరేజ్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టుల మీద, ఆర్టీసీ వారు పెట్టిన అక్రమ కేసుల ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు నారాయణపేట జిల్లా ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధు, విద్యార్థుల బస్సుల కోసం నిరీక్షిస్తున్న విద్యార్థుల తరఫున వారికి బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థుల సంఘం నాయకులు PDSU SFI ABVP విద్యార్థి సంఘాల నాయకులు వారికి బస్సు సౌకర్యం కల్పించాలని శాంతియుతంగా ధర్నా చేస్తున్నారని కనీసం విద్యార్థుల దగ్గరికి వచ్చి ఆర్టీసీ వారు మాట్లాడాలని డిమాండ్ చేసే కనీసం మర్యాద ఇవ్వకుండా ఇలా అక్రమ కేసులు నమోదు చేయడం సరైన పద్ధతి కాదని ఆర్టీసీ అధికారులు తీరు మార్చుకోవాలని హెచ్చరించారు,ఇప్పటికీ ఆర్టీసీ డిపో అధికారులమీద విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం ఉందని అనేక ఆరోపణలు ఉన్నాయి , ఇవి మార్చుకో పోగ మళ్లీ వారి మీద కేసులు పెట్టడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు, అలాగే సమాజంలో జరుగుతున్న మంచి చెడు విషయాలను విద్యార్థి సమస్యలను ప్రభుత్వ సమస్యలను అన్ని సమస్యలను ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్లి వివరించగలుగుతున్న జర్నలిస్టుల మీద అక్రమంగా కేసులు నమోదు,చేయడం మరి దారుణమని అన్నారు, ఆర్టీసీ నిర్లక్ష్యం స్పష్టంగా కనబడ్డమే కాదు ఇలా జర్నలిస్టుల మీద కేసులు పెట్టడం అంటే వారి హక్కుల్ని కాలరాయడమే అని అన్నారు, ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం వీడి విద్యార్థులకు బస్సు సౌకర్యాలు కల్పించాలి, వార్తలు కవరేజ్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టుల మీద అక్రమ కేసులు బనాయించడం అంటే వారు చేస్తున్న విధుల పట్ల నిర్లక్ష్యం కప్పిపించుకోవడానికి అని స్పష్టంగా కనబడుతుందని అన్నారు, ఇప్పటికైనా విద్యార్థి సంఘాల నాయకుల మీద జర్నలిస్టుల మీద పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని లేకపోతే ప్రగతిశీల యువజన సంఘం సంఘం ఆధ్వర్యంలో వారికి మద్దతు ఉంటూ పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టడం కాదు ఆర్టీసీ డిపోను కూడా ముట్టడిస్తామని వారు హెచ్చరించారు,

# కూరగాయల మార్కెట్ లో వ్యాపారిలతో మాట్లాడిన మంత్రి జూపల్లి



**కొల్లాపూర్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి** మునిసిపల్ పట్టణ కేంద్రంలో రాజా గారి బంగ్లా నుండి తాసిల్దార్ కార్యాలయం ఆర్ ఐ డి స్కూల్ ఎస్బిఐ బ్యాంకు రామాలయం వరకు ఆది వారం రోజు ఉదయం కూరగా టయల మార్కెట్లో కూరగా యలు కొనుకుంటున్న మంత్రి జూపల్లి. వ్యాపా రస్తులను పలకరిస్తూ వ్యాపారాలు ఎలా కొనసాగుతున్నాయి సెంటర్లో గాంధీ విగ్రహం ముందు ఉన్న మార్కెట్ లో కూరగాయల వ్యాపారులతో మాట్లాడుతున్న మంత్రి. వివిధ ప్రాంతాల నుండి రైతులు కూరగాయలను పండించి మార్కెట్కు ఆదివారం రోజు ఉదయాన ఆరు గంటలకు కూరగాయలను తీసుకువచ్చి ఇక్కడ ఉన్న వ్యాపారులకు కూరగాయలు అమ్ముకుంటారు మళ్లీ వ్యాపారస్తులు కూరగాయలను పబ్లిక్కు మార్కెటింగ్ చేస్తారు. మంత్రి కూరగాయల వ్యాపారుల దగ్గర నుండి ఎగుమతుల దిగుమతుల గురించి అదేవిధంగా వ్యాపారులతో దినచర్యలతో జీవన ఉపాధి మీకు లాభనష్టాల గురించి మాట్లాడుతున్న మంత్రి.

# ఓటేసి అండగా నిలబడ్డ కోటకొండ గ్రామ ప్రజలందరికి ధన్యవాదాలు



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి)** 2025 డిసెంబర్ 14న జరిగినటువంటి స్థానిక ఎన్నికల్లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ( ప్రజాపంథా ) పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటేసి మద్దతు తెలిపిన కోటకొండ ప్రజలందరికీ సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ కృతజ్ఞతలు తెలియజేస్తుంది. పార్టీ గెలుపు ఓటములు సహజమైనవిగాను, ప్రజాపంథా పార్టీ ఎప్పుడు సమద ృష్టితోటే చూస్తుందని ప్రకటన చేయడం జరుగుతుంది. ఈ రెండు మూడు రోజుల క్రితం గ్రామంలో వ్యాపారస్తులపైన వేధింపులకు మాస్ లైన్ పార్టీ పాల్పడుతుంది అని బిజెపి పార్టీ ఓ అభియోగం మోపడానికి, తప్పుడు ప్రచారం తీసుకోవడానికి ప్రయత్నం చేస్తుంది. ఇది కరెక్ట్ కాదని మాస్ లైన్ పార్టీగా ప్రకటిస్తూ వారి దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నాం. ఈ గ్రామంలో అభివ ృద్ధిని ఆకాంక్షించి వ్యాపారాల వ్యాప్తిని ఆకాంక్షించే పార్టీ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ అని అట్లాంటిది వ్యాపారాలకు ఆటంకంగా ఉంది అని దాడులు చేయిస్తుంది అని అభియోగం మోపే ప్రయత్నం చేయడం మూర?త్వం అవుతుంది. అని ప్రకటిస్తున్నాము

# లక్ష్మణ్ యాదవ్ మాతృమూర్తికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నివాళులు

**– ముడా చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని భరోసా**

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )** మహబూబ్ నగర్ నగరంలోని ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ నివాసంలో తీవ్ర విషాదం నెలకొంది. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మాత ృమూర్తి లక్ష్మి నర్సమ్మ అనారోగ్యంతో ఆదివారం పరమపదించగా, ఈ వార్త రాజకీయ, సామాజిక వర్గాల్లో దిగ్భ్రాంతిని కలిగించింది. విషాద వార్త తెలిసిన వెంటనే మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి లక్ష్మణ్ యాదవ్ నివాసానికి చేరుకుని, లక్ష్మి నర్సమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, లక్ష్మి నర్సమ్మ మరణం లక్ష్మణ్ యాదవ్ కుటుంబానికి తీరని లోటని, ఈ దుఃఖాన్ని ఏ మాటలతోనూ పూరించలేమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో వ్యక్తిగతంగా, పార్టీ పరంగా ఎల్లప్పుడూ తమ అండ ఉంటుందని భరోసా ఇచ్చారు. దేవుడు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆనంద్ గౌడ్, రాధా అమర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, అమరేందర్ రాజు, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్, రమేష్ యాదవ్, ఖాజా పాషా, ప్రవీణ్ కుమార్, ప్రశాంత్, యేసు తదితరులు పాల్గొన్నారు.



# నా వెంట ఉన్న ప్రతి ఓటర్లకు శతకోటి వందనాలు

## పెంట్లవెల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం మురిపాకుల చిట్టెమ్మ భర్త సురేందర్ గౌడ్



**కొల్లాపూర్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి** పెంట్లవెల్లి గ్రామ గ్రామ ప్రజలకు నమస్కారములు 14వ తేదీన జరిగిన రెండవ దశ స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో పెంట్లవెల్లి గ్రామ ప్రజలు టిఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా మురిపాకుల చిట్టెమ్మ కు అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు గెలుపు కోసం ప్రత్యక్షంగా పరోక్షకంగా పనిచేసిన పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు గ్రామ ప్రజలు అందరికీ ప్రత్యేకమైన శతకోటి అభినందనలు. మన గ్రామంలో ఏ సమస్య ప్రజలకు వచ్చిన నేను ప్రజల ముందుండి సమస్యను పరిష్కరించే విధంగా ముందు ఉంటాను పార్టీ నిబంధనలతో సిద్ధాంతాల దిశతో ముందుకు సాగి నిరంతరము పనిచేస్తానని ప్రజలకు కార్యకర్తలకు అభిమానులకు మాట ఇస్తున్నాను.అన్నంతరంనా ప్రతి ప్రయత్నం ఈ గ్రామం కోసమే మీకోసం నిలబడే మనసు మాత్రం ఎప్పటికీ మారదు మీరే నా బలం మీ తీర్పుకు నాకు 1000 ఏనుగుల బలం.నాకు సపోర్టుగా ఉన్న శ్రేణులకు,నా గెలుపు కోసం ఆకలి నిద్రలు లెక్క చేయక అహర్నిశలు పనిచేసిన పార్టీ హ ృదయాలకు శిరసు వంచి నమస్కరిస్తున్నమాన గ్రామ ఓటర్ మహాశయులందరికీ హ ృదయపూర్వకంగా ధన్యవాదములు. రేపు పెంట్లవెల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేస్తున్న మా సతీమణి మురిపాకుల చిట్టెమ్మ ఆత్మబంధువులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మేము మీకు శతకోటి వందనాలు సమర్పించుకుంటున్నాం.

## ప్రమాణ శ్రీకారానికి ముస్తాబైన గ్రామపంచాయతీ భవనం

**కొల్లాపూర్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి** కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామంలో ప్రమాణ శ్రీకారానికి ముస్తాబైన గ్రామపంచాయతీ భవనం లోపలి భాగంలో టిఆర్ఎస్ పార్టీ పింక్ కలర్ తో ముస్తాబు చేశారు. 22 తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు రామాపురం గ్రామ సర్పంచ్ ఎన్నికైన సర్పంచ్ మరియు డిప్యూటీ సర్పంచ్ వార్డు మెంబర్లు అందరిని గ్రామపంచాయతీ ఆవరణలో ప్రమాణ శ్రీకారం చేయిస్తున్న కొత్త సర్పంచ్లకు ముస్తాబైన గ్రామపంచాయతీ.



# మహిళా సంఘం భవన నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

**– ఎంప్లాయిస్ కాలనీలో నిర్మాణ పనుల పరిశీలనలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు**



**మహబూబ్‌నగర్ డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్‌నగర్ నగరంలోని ఎంప్లాయిస్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న మహిళా సంఘం భవనాన్ని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతిని క్షుణ?ంగా పరిశీలించిన ఆయన, పనుల నాణ్యత, ఉపయోగిస్తున్న సామగ్రి, నిర్మాణ వేగం తదితర అంశాలపై కాంట్రాక్టర్‌ను వివరంగా ప్రశ్నించి సమాచారం సేకరించారు. ఈ సందరరేగా కాంట్రాక్టర్ ఎస్.ఆంజనేయులతో మాట్లాడిన ఎమ్మెల్యే, మహిళలకు ఉపయోగపడే విధంగా అన్ని మౌలిక సదుపాయాలతో భవనాన్ని నిర్మించాలని స్పష్టం చేశారు. ఎలాంటి ఆలస్యం లేకుండా నిరి?త కాలవ్యవధిలో భవనాన్ని పూర్తి చేసి మహిళా సంఘాల సభ్యులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలకు ఈ భవనం ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, ప్రతి అంశాన్ని పర్యవేక్షిస్తూ ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. మహిళల సాధికారతకు ఇటువంటి మౌలిక సదుపాయాలు ఎంతో అవసరమని, మహిళా సంఘం భవనం వారి అభివ ృద్ధికి కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు వందనాలు

**- నేడు గువ్వలోనిపల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం**
**- ప్రమాణ స్వీకారానికి అందరూ ఆహ్వానితులే**
**-సర్పంచ్ పానుగంటి శ్రీదేవి నరసింహ**



**నాగర్ కర్నూల్ 21 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి**
నేడు నూతనంగా ఎన్నికైన గువ్వలోని పల్లి గ్రామ సర్పంచ్ పానుగంటి శ్రీదేవి నరసింహ ప్రమాణ స్వీకారానికి గ్రామ ప్రజలతో పాటు శ్రేయోభిలాషులు హాజరుకావాలనివిజ్ఞప్తి చేశారు. ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎన్నికల్లో తమను అత్యధిక మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు వందనాలు అని పేర్కొన్నారు. గ్రామ అభివ ృద్ధికి అహర్నిశలు క ృషి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామాభివ ృద్ధికి ఉప సర్పంచ్ తో పాటు వార్డ్ మెంబర్లు సహకారం ఎంతో అవసరమని, అందరం కలిసి గువ్వలోనిపల్లి గ్రామ అభివ ృద్ధికి తోడ్పాటు అందిస్తామని ఈ సందరరేగా గువ్వలోనిపల్లి సర్పంచ్ పానుగంటి శ్రీదేవి నరసింహ వ్యాఖ్యానించారు. అదేవిధంగా 472 ఓట్ల మెజార్టీతో గెలిపించినందుకు గ్రామ ప్రజలకు పేరుపేరునా ఆమె హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# కే.టి.దొడ్డి మండలంలో నూతనంగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సర్పంచ్,ఉపసర్పంచ్‌లకు శుభాకాంక్షలు



**గద్వాల డిసెంబర్ 21(ప్రజా జ్యోతి ప్రతినిధి)**
:కే.టి.దొడ్డి మండలంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించి నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచులు,వార్డు సభ్యులకు ఎం.ఆర్.పి.ఎస్ ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య మాదిగ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ,గ్రామ పరిపాలన బాధ్యతలు చేపట్టిన ప్రజాప్రతినిధులు గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించి,సమగ్ర గ్రామాభివ ృద్ధికి క ృషి చేయాలని ఆకాంక్షించారు.ముఖ్యంగా గ్రామాలలో రోడ్ల సమస్యలను పరిష్కరించడంతో పాటు,బస్సు సౌకర్యం లేని గ్రామాలకు రవాణా సదుపాయం కల్పించాలన్నారు.విద్య,వైద్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.వ ృద్ధులు,వితంతువులు, వికలాంగులు,ఒంటరి మహిళలకు అర్హత మేరకు పింఛన్లు మంజూరు చేయడంతో పాటు,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని,డ్రైనేజీ కాల్వలను ఎప్పట ికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. అలాగే వీధి దీపాల నిర్వహణ, మరుగుదొడ్ల నిర్మాణంపై ద ృష్టి పెట్టాలని అన్నారు.యువతకు రాజకీయంగా,క్రీడల రంగంలో అవకాశాలు కల్పించా లని,ప్రభుత్వ నిధులను వ ృథా చేయకుండా ప్రజా అవసరాలు,గ్రామాభివ ృద్ధి కోసం వినియోగించాలని సూచించారు.గ్రామ సభలు సజావుగా నిర్వహించి,అన్ని కులాల వారిని సమానంగా చూసి,గ్రామాభివ ృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## కులం పేరుతో దూషించిన వ్యక్తి మీద చర్యలు తీసుకోవాలి



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 21( ప్రజా జ్యోతి)**
నారాయణపేట మండలం బోయిన్పల్లి తండ కు చెందిన మాజీ ప్రజా ప్రతినిధి కర్నే గోపాల్ మీద అ కారణంగా దాడి చేసి బూతులు తిట్టిన బండి వేణుగోపాల్ మీద చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చినట్టుగా కర్నే గోపాల్ తెలిపారు. స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థికి మద్దతు చేయలేదని చెప్పి ఆ కారణంగా బండి వేణుగోపాల్ మీద చట్టపర్యమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు, ఒక మాజీ ప్రజా ప్రతినిధిని ఎంపిటిసిగా మాజీ సర్పంచ్ గా పనిచేసిన నామీద కారణంగా దాడి చేయడం దారుణం అన్నారు

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, డిసెంబర్ 21( ప్రజా జ్యోతి):**
కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన కొత్తోల్ల బాలరాం, నకినమోని రాములుఅనారోగ్యం తో చనిపోయారు. గ్రామస్తుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబాలకు పరామర్శించి,5000/- చొప్పున రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ఎవరు ధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసనిచ్చారు వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ గౌడ్, సర్పంచ్ తలసాని క ృషా?రెడ్డి, ఉప సర్పంచ్ నిజాముద్దీన్, వార్డు సభ్యులు కిషోర్, మల్లేష్ జంగమయ్య, విజయ డైరీ చైర్మన్ కంకల శ్రీశైలం, మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు పురం రాంరెడ్డి, డొక్కలింగం, తాంద్ర తిరుపతి, శ్రీనివాసులు, రమేష్, క ృష?, పాండు, ఉన్నారు.

## ఘనంగా త్రిషిక ప్రథమ జన్మదిన వేడుకలు

**– ధనలక్ష్మి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వినోద్ కుమార్ హాజరు**



**మహబూబ్‌నగర్ డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్‌నగర్ నగరానికి చెందిన దాసరి వెంకట నర్సయ్య యాదవ్ ఆహ్వానం మేరకు ఆయన మనుమరాలు, భరత్ కుమార్ యాదవ్%--%దేవకి దంపతుల కుమార్తె చి. త్రిషిక ప్రథమ జన్మదిన వేడుకలు నగరంలోని ధనలక్ష్మి కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారి త్రిషికను ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారి ఆరోగ్యంగా, దీరాయుష్షుతో సుఖసంతోషాలతో ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు టంకర క ృష?య్య యాదవ్, రమేష్ యాదవ్ పాల్గొన్నారు.

## నూతన సర్పంచి కృషారెడ్డిని సన్మానించిన ఫుడ్ కమిషన్ చైర్మన్



**కల్వకుర్తి,డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి)**
కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామ పంచాయతీ నూతన సర్పంచిగా తలసాని క ృషా?రెడ్డి, ఉపసర్పంచి నిజాముద్దీన్ కు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు క ృషి ఫలితమే ఈ గెలుపుకు నాంది అన్నారు. గ్రామ ప్రజలకు కార్యకర్తలను అభినందించారు రానున్న ఎంపీటీసీ జడ్పిటిసి ఎలక్షన్ లో కూడా కష్టపడి విజయం సాధించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ విజయ్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ డొక్క లింగం, నాయకులు చందు, మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్, డొక్క మల్లేష్, ఆంజనేయులు, రమేష్, శ్రీనివాసులు, పాండు, క ృష? తదితరులు ఉన్నారు

# జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నాం




## అశోక్ టాకీస్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసనలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యలు

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాపాడటం అంటే దేశంలోని పేదల హక్కులను కాపాడటమేనని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఎఐసీసీ పిలుపు మేరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అశోక్ టాకీస్ చౌరస్తాలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని యూపీఏ ప్రభుత్వం పేద, గ్రామీణ, శ్రమజీవి ప్రజలకు ఆత్మగౌరవంతో జీవించే హక్కు కల్పించాలనే లక్ష్యంతో 2005లో పార్లమెంటులో చట్టరూపం దాల్చిన ఈ పథకం 2006 నుంచి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చిందని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా దాదాపు 5 వేల కోట్ల పని దినాలను కల్పించిన ఏకైక పథకంగా ఇది చరిత్ర స ృష్టించిందన్నారు. సుమారు 14 కోట్ల మంది కూలీలు, పేద కుటుంబాలు ఈ పథకం కింద నమోదు చేసుకుని ఉపాధి పొందుతున్నారని, ఇప్పటివరకు గ్రామీణ భారతదేశానికి 11 లక్షల 75 వేల కోట్ల రూపాయలకు పైగా వేతనాలు నేరుగా కూలీల ఖాతాల్లో జమ అయ్యాయని వివరించారు.ఈ పథకం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వలసలు గణనీయంగా తగ్గాయని, పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత లభించిందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందని చెప్పారు. చెరువులు, కుంటలు, కాలువలు, రోడ్లు, పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు వంటి లక్షలాది శాశ్వత ఆస్తులు ఈ పథకం ద్వారా నిర్మించబడ్డాయని తెలిపారు. కరువు, మహమ్మారి, ఆర్థిక సంక్షోభ సమయాల్లో ఈ పథకం పేదలకు రక్షణ కవచంలా నిలిచిందన్నారు.ఇంతటి ప్రజాప్రయోజనకరమైన పథకాన్ని 'మారుస్తాం%--%మెరుగుపరుస్తాం' అనే నినాదాలతో అధికారంలోకి వచ్చిన బీజేపీ%--%ఎన్డీఏ ప్రభుత్వం, నిధులు తగ్గించడం, పనిదినాలు తగ్గించడం, చెల్లింపుల్లో ఆలస్యం చేయడం ద్వారా క్రమంగా నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ పథకానికి ప్రాణప్రతిష' చేసిన మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నం కేవలం పేరు మార్పు కాదని, పేదల హక్కులు, సామాజిక న్యాయం, గాంధేయ ఆలోచనలను తొలగించే రాజకీయ దురుద్దేశమని విమర్శించారు. ఇది పేదలు, గ్రామీణ శ్రమజీవులపై నేరుగా చేసిన దాడిగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని స్పష్టం చేశారు.ఈ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీతో పాటు ఇండియా కూటమిలోని పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు ఏకమై ఉద్యమిస్తున్నాయని తెలిపారు. మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ, ఒక్కరోజు వార్తలకే పరిమితం కాకుండా ఈ పథకం వల్ల ప్రతి గ్రామంలో జరిగిన అభివ ృద్ధి, లభించిన ఉపాధి, తగ్గిన వలసలను ప్రజల ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందని



సూచించారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కాపాడటమే దేశంలోని పేదల హక్కులను, గాంధేయ విలువలను కాపాడటమని, పేదల పక్షాన కాంగ్రెస్ పార్టీ చివరి వరకు పోరాడుతుందని తెలిపారు.అంతకుముందు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జి. మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, ఐఎన్టీయూసీ రాములు యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్.పి. వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, వేముల క ృష?య్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అవేజ్, సంజీవరెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వి. మహేందర్, టంకర క ృష?య్య, శేఖర్ నాయక్, సిజె బెనహర్, ఫయాజ్, మైత్రి యాదయ్య, సేవాదళ్ అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, అజ్మత్ అలి, అర్షద్ అలి, ప్రవీణ్ కుమార్, మోయిాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు

**-నేడు చందాపూర్ గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం**
**- ప్రమాణ స్వీకారానికి అందరూ ఆహ్వానితులే**
**- సర్పంచ్ తిప్పర్తి పవన్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని, చందాపూర్ గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారోత్సవానికి గ్రామ ప్రజలు శ్రేయోభిలాషులు అందరూ ఆహ్వానితులని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ సందరరేగా తిప్పర్తి పవన్ రెడ్డి మాట్లాడుతూ తమను సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా గ్రామ అభివ ృద్ధికి ప్రత్యేక ద ృష్టి సారించి అభివ ృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తానని ఆయన స్పష్టం చేశారు. గ్రామ అభివ ృద్ధికి రాజకీయాలకు అతీతంగా అందరి సహకారంతో ముందుకు వెళ్తానని ఆయన వ్యాఖ్యానించారు. అదే మాదిరిగా ఉప సర్పంచ్ తో పాటు వార్డు సభ్యుల సహకారంతో చందాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆయన స్పష్టం చేశారు. తమ ఎజెండా గ్రామ అభివ ృద్ధి లక్ష్యమన్నారు. నేడు జరగబోయే ప్రమాణస్వీకారం ఇదే ఆహ్వానంగా భావించి అందరూ తరలివచ్చి ప్రమాణోత్సవ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# మృతుని కుటుంబానికి రావుల ఆర్థిక సహాయం



**రేవల్లి, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):**

పానగల్ మండలం గోప్లాపూర్ గ్రామానికి చెందిన కేతురు స్వామి ఇటీవల అనారోగ్యంతో మ ృతి చెందారు. ఆయన కుటుంబం తీవ్ర పేదరికంలో ఉన్న విషయం గ్రామ బి.ఆర్.ఎస్ నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధి చిట్టిరాజుల నరసింహ ద్వారా మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి ద ృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమాచారం తెలుసుకున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి స్పందించి మ ృతుని కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా గ్రామ బి.ఆర్.ఎస్ నాయకులు సోమిశెట్టి కిషోర్ కుమార్ రూ.10,000 నగదు సహాయాన్ని మ ృతుని భార్య కే.లక్ష్మీకి అందజేశారు. ఈ సందరరేగా స్వామి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందించిన రావుల చంద్రశేఖర్ రెడ్డికి, బి.ఆర్.ఎస్ నాయకులకు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పీటీసీ మిద్దె క ృష?, మిద్దె అశోక్ కుమార్, చిట్టిరాజుల నరసింహ, జి.నరసింహ, బూషరాజుల రామక ృష?, సుమన్, బాబు, గంధం రిషి, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి ఆటో బోల్తా

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి)
నారాయణపేట జిల్లా( కోస్గి రూరల్) దోమ మండల కేంద్రంలోని కొండయ్య పల్లి గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు కోస్గి మండల కేంద్రంకనికి వారి పనుల మీద ఆటోలో బయలుదేరారు, కోస్గి చేరుకునే క్రమంలోనే శాంతినికేతన్ స్కూల్ దగ్గర ఆటో బోల్తాపడడం జరిగింది, స్థానికులు గమనించి 108 సమాచారం అందించారు, సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది 5 నిమిషాల్లో సంఘటన స్థలానికి చేరుకొని, ఐదు మంది స్వల్ప గాయాలు కావడంతో వెంటనే క్షతగాత్రులకు టెక్నీషియన్ అసద్ ప్రథమ చికిత్స చేస్తూ, కోస్గి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది, నిమిషాల వ్యవధిలోనే స్పందించి 5 క్షతగాత్రులను కాపాడినందుకు గాను స్థానికులు, ప్రభుత్వ వైద్యులు 108 సిబ్బందిని అభినందించారు




# వెంకటేశ్వర బావి పాఠశాలను సందర్శించిన పూర్వ విద్యార్థులు

**-రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మేనేజింగ్ డైరెక్టర్ గణపతి రెడ్డి**
**-అనుష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత అండపల్లి జలంధర్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి**

నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలంలోని వెంకటేశ్వర్ల భావి గ్రామంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు అయినా రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ గణపతి రెడ్డి అనుష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డి వారి బ ృందం ఆదివారం పాఠశాల వద్ద సందర్శించి పాఠశాలను పరిశీలించారు. అనంతరం వారు చదువుకున్న రోజుల్లో పూర్వజ్ఞాపకాలను వారు నెమరు వేసుకున్నారు. ఈ పాఠశాలలో చదివి రాష్ట్రంలోని ఉన్నత స్థానంలో ఉన్నందుకు మేము ఎంతో గర్వపడుతున్నామని వారు స్పష్టం చేశారు. కాగా ఈ పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడం చాలా బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు. మేము చదువుకున్న పాఠశాలను ఏదో చేయాలన్న సదుద్దేశంతోనే నేడు పాఠశాలను సందర్శించడం జరిగిందని వారు స్పష్టం చేశారు. అప్పటికప్పుడు ఇంజనీర్ల బ ృందాన్ని పాఠశాలకు రప్పించి అవసరం ఉంటే మరమ్మత్తుల, లేక నూతన బిల్డింగ్ కొరకు నివేదిక పంపించాలని ఇంజనీర్లను వారు ఆదేశించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దాసరి అంబ నారాయణ, జంగయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారుు



# పాలమూరులో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసన

## – ఉపాధి హామీ పథకంలో మార్పులను ఉపసంహరించుకోవాలని డిమాండ్

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అధ్యక్షతన ఆదివారం మహబూబ్‌నగర్ నగరంలోని అశోక్ టాకీస్ చౌరస్తాలో గాంధీ విగ్రహం వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మార్పులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తీసివేయడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఈ మార్పులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలోని పేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు. కరువు, మహమ్మారి, ఆర్థిక సంక్షోభ సమయాల్లో ఈ పథకం పేదలకు రక్షణ కవచంలా నిలిచిందన్నారు. పనిదినాలు తగ్గించడం, వేతన చెల్లింపుల్లో ఆలస్యం చేయడం ద్వారా ఈ పథకాన్ని క్రమంగా నిర్వీర్యం చేయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగింపును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి కేవలం




పథకంగా మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఇది ప్రజల పని చేసే హక్కును హరించడమేనని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో టీజీఎంఎప్సీ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ విజయ్ కుమార్, నాయకులు వినోద్ కుమార్, మిథున్ రెడ్డి, చంద్రకుమార్ గౌడ్, జహీర్ అక్తర్, ఎన్.పి. వెంకటేశ్, సీజే బెనహర్, సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, బాద్మీ శివకుమార్, శెట్టి చంద్రశేఖర్, మధుసూదన్ రెడ్డి, మిన్హాజ్, అశోక్ కుమార్, అవేజ్, ఫయాజ్, రాజేశ్వర్ రెడ్డి, అజ్మత్ అలీ, మహేందర్, కృష?య్య తదితరులు పాల్గొన్నారు.

# ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మాతృమూర్తి కన్నుమూత

## – సంతాపం తెలిపిన డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మాతృమూర్తి లక్ష్మి నర్సమ్మ స్వల్ప అనారోగ్యంతో ఆదివారం మ ృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఆమె మ ృతితో లక్ష్మణ్ యాదవ్ కుటుంబంలో తీరని లోటు ఏర్పడిందని పలువురు నేతలు పేర్కొన్నారు.

విషయాన్ని తెలుసుకున్న వెంటనే మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి తదితరులు లక్ష్మణ్ యాదవ్ నివాసానికి చేరుకుని లక్ష్మి నర్సమ్మ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందరరేగా డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, లక్ష్మి నర్సమ్మ మ ృతి లక్ష్మణ్ యాదవ్ కుటుంబానికి తీరని లోటని, మాటలతో వరి?ంచలేని బాధని అన్నారు. ఈ కఠిన సమయంలో కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మ ృతాత్మకు శాంతి చేకూరాలని,



కుటుంబానికి ఈ విషాదాన్ని తట్టుకునే శక్తి కలగాలని ప్రార్థించారు.

ఈ సంతాప కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, బుద్దారం సుధాకర్ రెడ్డి, అమరేందర్ రాజు, ప్రవీణ్ కుమార్, వి. మహేందర్, సిరాజ్, మొహమ్మద్ రియాజుద్దీన్, రమేష్ యాదవ్, మాజీ ఖాజా పాషా, పులిజాల రవికిరణ్ ప్రశాంత్, యేసు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలంలో మల్లికార్జున స్వామి దర్శనం

## రాష్ట్ర సుభిక్షం, ప్రజల శాంతి సమ ృద్ధి కోసం ప్రార్థనలు చేసిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శాంతికుమార్

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం క్షేత్రంలో కొలువైన శ్రీ మల్లికార్జున స్వామిని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. శాంతికుమార్ దర్శించుకున్నారు. ఈ పుణ్యదర్శనానికి పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన సుమారు 60 మంది భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు కూడా ఆయన వెంట పాల్గొన్నారు. ఈ సందరరేగా మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన శాంతికుమార్, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సమ ృద్ధి ప్రసాదించాలని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. ధర్మం, ఆధ్యాత్మికత భారతీయ సంస్క ృతికి మూలస్తంభాలని, సమాజంలో సత్సంకల్పం, నైతిక విలువలను పెంపొందించడంలో ఇలాంటి పవిత్ర క్షేత్రాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు. అనంతరం వారు శ్రీశైలంలో ఉన్న శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందరరేగా శాంతికుమార్ మాట్లాడుతూ, ఈ స్ఫూర్తి కేంద్రం యువతలో దేశభక్తి, ధైర్యం, కర్తవ్యనిష‘ వంటి విలువలను నాటే ప్రేరణా స్థలమని పేర్కొన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం, ఆయన చేసిన త్యాగాలు, చూపిన పరాక్రమం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వామివారి ఆశీస్సులు పొందడంతో పాటు, శివాజీ మహారాజ్ ఆదర్శాలను జీవితంలో ఆచరించాల్సిన అవసరాన్ని పరస్పరం చర్చించుకున్నారు. ఆధ్యాత్మిక శక్తి, జాతీయ భావం సమాజాన్ని సన్మార్గంలో నడిపిస్తాయనే విశ్వాసాన్ని ఈ పుణ్యయాత్ర మరింత బలపరిచిందని వారు అభిప్రాయపడ్డారు.



# ఇరిగేషన్ రోడ్డుతో పాటే పంచాయతీ రోడ్డు నిర్మించాలి

## – నాగపూర్ గ్రామస్తుల డిమాండ్



**రేవల్లి,డిసెంబర్ 21(ప్రజా జ్యోతి ):**

గ్రామంలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న రోడ్డు సమస్యపై నాగపూర్ గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రేవల్లి బ్రిడ్జి నుంచి నాగపూర్ బిగ్ బావి వరకు ఇరిగేషన్ రోడ్డు పనులు చేపడుతుండగా, వాటితో పాటే నాగపూర్ గ్రామ పంచాయతీ మీదుగా వెళ్లే ప్రధాన రహదారిని కూడా తక్షణమే నిర్మించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీ మీదుగా బీటీ రోడ్డు నిర్మిస్తామని అధికారులు హామీ ఇచ్చారని, అయితే నేటికీ ఆ హామీ అమలుకాకపోవడం వల్ల గ్రామస్తులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని తెలిపారు. అధికారులు ఇచ్చిన మాట తప్పడంతో ఏళ్ల తరబడి రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్డు బురదమయంగా మారి ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఇరిగేషన్ రోడ్డు పనులు కొనసాగుతున్న ఈ సమయంలోనే, గ్రామ పంచాయతీ రోడ్డును కూడా నిర్మిస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి వెంటనే నిధులు మంజూరు చేసి రోడ్డు పనులు ప్రారంభించాలని వారు కోరుతున్నారు.

# పేదలతోనే నా ప్రయాణం మొదలు పెడతా

## సర్పంచ్ హబీబా పసియుద్దీన్

**జడ్చర్ల , డిసెంబర్ 21, ప్రజా జ్యోతి**

తాటిపర్తి గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో వేగంగా ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని గ్రామ సర్పంచ్ హబీబా పసియుద్దీన్ స్పష్టం చేశారు. గ్రామాభివ ృద్ధిలో భాగంగా ముందుగా పారిశుధ్యానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని ఆమె తెలిపారు. అవసరమైన ప్రాంతాలలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణం, హైమాస్ట్ లైట్ల ఏర్పాటు వంటి మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. అలాగే విద్య, వైద్య సదుపాయాల అభివ ృద్ధిపై ప్రత్యేక ద ృష్టి సారిస్తామని పేర్కొన్నారు. గ్రామంలో అవసరమైన ప్రభుత్వ భవనాల నిర్మాణానికి క ృషి చేస్తానని, వ ృద్ధులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తానని తెలిపారు. అర్హులైన పేదలకు అన్ని విధాలుగా సహకారం అందిస్తూ, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. “నా సర్పంచిగా తొలి అడుగు పేద ప్రజల సంక్షేమంతోనే మొదలవుతుంది. ప్రజలు%--%అధికారుల సమన్వయంతో తాటిపర్తి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి దిశగా నడిపిస్తాను” అని సర్పంచ్ హబీబా పసియుద్దీన్ అన్నారు.



# 'కాంగ్రెస్‌తో ఎలాంటి పొత్తు లేదు: పరమళ్ళ ప్రకాష్, కురువ చిన్న మల్లయ్య స్పష్టం

**-డబ్బు ఖర్చు లేకుండానే 210 ఓట్లు: ప్రజల విశ్వాసమే బలం**

**-వాట్సాప్ తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు: పరమళ్ల ప్రకాష్, కురువ చిన్న మల్లయ్య**




**చిన్నంబావి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని వెల్లటూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల విషయంలో సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరమళ్ల ప్రకాష్ గ్రామ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు 210 ఓట్లు వేసిన ప్రతి ఓటరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు చూపిన విశ్వాసం మరువలేనిదని పేర్కొన్నారు.ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా పోటీ చేసిందని, బీఆర్ఎస్ అభ్యర్థిగా బీజేపీ మద్దతుతో తాము బరిలో నిలిచామని స్పష్టం చేశారు. అయితే కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఘన విజయం సాధించాడంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఖండించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు తప్పుడు వార్తలు ప్రచారం చేస్తోందని ఆరోపించారు.ఎన్నికల సమయంలో కొందరు అభ్యర్థులు భారీగా డబ్బులు ఖర్చు చేసినప్పటికీ, తాము ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా 210 ఓట్లు సాధించామని, ఇది గ్రామ ప్రజల మద్దతుకు నిదర్శనమని తెలిపారు. ఈ ఫలితంతో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో మరింత బలంగా ముందుకు సాగుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి పొత్తు లేదని స్పష్టం చేశారు. ఎన్నికల అనంతరం బీఆర్ఎస్,బీజేపీ,కాంగ్రెస్ ఉమ్మడి అభ్యర్థి అంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా తప్పుడు ప్రచారమని ఖండించారు. మండల స్థాయిలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్,బీజేపీ పొత్తు కాంగ్రెస్‌కు సమానంగా ఫలితాలు సాధించిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్,బీజేపీ పొత్తు తో కొనసాగుతుందని, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగానే రాజకీయ పోరాటం ఉంటుందని స్పష్టం చేశారు. 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పరమళ్ల ప్రకాష్, బీసన్న, రవి, బోరవెల్లి రవి, బండారి వెంకటేష్, పరమళ్ల నరసింహ, పృథ్విరాజ్, సంకటి విజయ్ తదితరులు పాల్గొన్నారు

# జడ్చర్ల మైనారిటీ గురుకుల విద్యార్థుల క్రీడా ప్రతిభకు జిల్లా స్థాయి గుర్తింపు

**జడ్చర్ల, డిసెంబర్ 21, ప్రజా జ్యోతి**



వనపర్తి పట్టణంలో గత మూడు రోజులుగా నిర్వహించిన జిల్లా స్థాయి 'జోష్' క్రీడా పోటీల్లో జడ్చర్ల మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి పలు విభాగాల్లో పతకాలు సాధించారు. ప్రిన్సిపాల్ కల్పన ఆధ్వర్యంలో విద్యార్థులు క్రీడల్లో శిక్షణ పొంది, జిల్లా స్థాయిలో తమ సత్తాను చాటారు. ఖో–ఖో పోటీల్లో అండర్–14 విభాగంలో జడ్చర్ల మైనారిటీ గురుకుల జట్టు విజేతగా నిలవగా, అండర్–17 విభాగంలో రన్నరప్ స్థానం సాధించింది. కబడ్డీ పోటీల్లో అండర్–14 విభాగంలో రన్నరప్‌గా నిలిచి ప్రశంసలు అందుకుంది. అలాగే బాల్ బాడ్మింటన్ అండర్–17 విభాగంలో కూడా రన్నరప్ స్థానం సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. అథ్లెటిక్స్ విభాగంలో విద్యార్థులు వ్యక్తిగత ప్రతిభను చాటారు. అండర్–14 విభాగంలో సరిత షాట్‌పుట్‌లో విజేతగా నిలవగా, అండర్–17 విభాగంలో ఘౌసియా షాట్‌పుట్‌లో విజయం సాధించింది. అదే విభాగంలో మెహరాజ్ రన్నింగ్ పోటీలో తృతీయ స్థానాన్ని దక్కించుకున్నారు. చెస్ పోటీల్లో అండర్–19 విభాగంలో ఆఫ్రీన్ విజేతగా నిలిచి ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. ఈ విజయాలు జడ్చర్ల మైనారిటీ గురుకుల విద్యార్థుల క్రీడా నైపుణ్యానికి, ఉపాధ్యాయుల శ్రమకు ప్రతీకగా నిలిచాయి. విజేతలందరికీ, అలాగే పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక అభినందనలు తెలిపింది. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఆపద్బాంధవుల్ల సేవలు మరువలేనివి

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి)**



నారాయణపేట జిల్లా కరా?టక రాష్ట్రం గుర్మిత్కల్ మండలం దంతపురం గ్రామానికి చెందిన రాజేశ్వరి తన రెండవ కాన్పు నిమిత్తం, ఏడు నెలల గర్భిణీ పురిటి నొప్పులతో బాధపడుతూ, నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. స్థానిక వైద్యురాలు,డాక్టర్ :హిమజ( గైనకాలజిస్ట్) ఆధ్వర్యంలో నార్మల్ డెలివరీ చేశారు, నెలలు నిండకముందే జన్మించినమగ శిశు జన్మించింది, అప్పుడు పుట్టిన మగ శిశు కేవలం 700 గ్రాముల ఉండడం గమనించిన వైద్యులు డాక్టర్ మహేంద్ర అప్పుడు పుట్టిన మగ శిశు కేవలం 700 గ్రాముల ఉండడం గమనించిన వైద్యులు డాక్టర్ మహేంద్ర ( పీడియాట్రిక్స్) గారు, అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి గమనించిన అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వెంటనే 108 మాత శిశు అంబులెన్స్‌కి సమాచారం అందించాడు హుటాహుటిన సంఘటన స్థలాన్ని చేరుకున్న 108 సిబ్బంది అప్పుడే పుట్టిన శిశువు 700 గ్రాముల తక్కువ బరువు ఉండటం మరియు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది గమనించి, మాత శిశువు అంబులెన్స్ లోనే వెంటిలేటర్ సాయంతో మహబూబ్నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మహబూబ్నగర్ జిల్లా ఆసుపత్రి చేరులు మాత శిశువు అంబులెన్స్ సేవలు మరియు సిబ్బంది టెక్నీషియన్ భీమిరెడ్డి, పైలెట్ ఆనంద్ లను అభినందించారు

# రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో నాగర్ కర్నూల్ విద్యార్థుల ప్రతిభ

**-గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు**






**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 21ప్రజా జ్యోతి**

రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో నాగర్ కర్నూల్‌జిల్లా విద్యార్థులు ప్రతిభ కనపర్చి గోల్డ్ మెడల్‌సాధించారు.ఆదివారం అచ్చంపేటలోని శ్యామ్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన 8వ, రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్. వంశీకృష? ప్రారంభించారు.ఈ పోటీలలో నాగర్‌కర్నూల్ జిల్లా తైక్వాండో విద్యార్థులు నలుగురుగోల్డ్ మెడల్స్ సాధించారు.పుంసే బాలికల సబ్ జూనియర్ విభాగంలో తేజ వర్షిని గోల్డ్ మెడల్ సాధించగా,క్యాడేట్ విభాగంలో సిరి చందన గోల్డ్‌మెడల్ సాధించగా,సీనియర్ గర్ల్స్ విభాగంలోశ్రుతి గోల్డ్ మెడల్ సాధించగా,పుంసే బాయ్స్ సబ్ జూనియర్ విభాగంలో గౌతమ్ రాజ్ గోల్డ్ మెడల్ సాధించి ప్రతిభ కనపర్చారు.మెడల్స్ సాధించిన విద్యార్థులకు జిల్లా %ూ+ఖీ% సెక్రటరీ నాగేశ్వర్ రావు, పాండు చేతుల మీదుగా విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేసారు.అనంతరం విద్యార్థులను నాగర్ కర్నూల్ జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ తెప్ప శ్రీనివాస్,జనరల్ సెక్రెటరీ రవికుమార్,ట్రెజరర్‌మాస్టర్ స్వాతి నాగర్ కర్నూల్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ సభ్యులు,తల్లిదండ్రులు, విద్యార్థులను అభినందించారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో సైబర్ బాధితులకు ఊరట

**– 77 కేసుల పరిష్కారం, రూ.16.96 లక్షల రికవరీ**

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )**




మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో సైబర్ నేరాల బాధితులకు గణనీయమైన ఉపశమనం లభించింది. జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన సైబర్ క్రైమ్ కేసుల్లో మొత్తం రూ.16,96,579 రికవరీకి సంబంధించి 77 కేసులు పరిష్కరించబడ్డాయని జిల్లా ఎస్పీ దరావత్ జానకి వెల్లడించారు.జాతీయ లోక్ అదాలత్ ద్వారా సైబర్ నేరాల బాధితులకు త్వరిత న్యాయం అందడం ఎంతో ప్రయోజనకరమని ఎస్పీ తెలిపారు. న్యాయ ప్రక్రియలో ఆలస్యం లేకుండా బాధితులకు వారి డబ్బు తిరిగి అందేలా ఈ వేదిక కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సైబర్ ఫ్రాడ్ జరిగిన వెంటనే, ముఖ్యంగా మొదటి గంటలోనే ఫిర్యాదు చేయడం అత్యంత కీలకమని ప్రజలకు సూచించారు. అలా చేస్తే పోయిన మొత్తాన్ని తిరిగి పొందే అవకాశాలు అధికంగా ఉంటాయని వివరించారు. సైబర్ నేరాల దర్యాప్తులో సమర్థవంతంగా పని చేసి బాధితులకు న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషించిన మహబూబ్ నగర్ డి 4 సీ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ లోక్ అదాలత్ ప్రజలకు న్యాయ

# యువత స్వయం ఉపాధి వైపు దృష్టి పెట్టాలి





## -ఎమ్మెల్యే డా.కూచకుళ్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్: డిసెంబర్ 21ప్రజా జ్యోతి
యువత ఆరోగ్యంగా ఉంటేనే అన్ని రంగాల్లో రాణించగలరని ఆరోగ్య పరిరక్షణకు జిమ్‌లు ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.ఆదివారంనాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో "ఎస్.ఎస్ క్లాసిక్ జిమ్"ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్.రాజేష్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని జిమ్ ఏర్పాటు చేసిన జిమ్ యజమాని ట్రైనర్‌షేఖ్ సాజిద్‌ను అభినందించారు.నాగర్ కర్నూల్ పట్టణం అన్ని రంగాలలో ముందుండేలా కృషి చేస్తున్నామని,ప్రైవేట్ రంగాలలో ఇలాంటివ్యాపారాలు పెరగాలని,ప్రజలకు అన్ని వసతులు ఒకే చోట లభిస్తే వ్యాపార అభివృద్ధి సాధ్యమనిఅన్నారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వేనేపల్లి రమణారావు,మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు హబీబ్ ఉర్ రెహమాన్,మాజీ కౌన్సిలర్లు కొత్త శ్రీనివాసులు, మహమ్మద్ నిజాముద్దీన్,తీగల సునెంద్ర,మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ హసన్,మహమ్మద్ ఖాదర్ పాల్గొన్నారు.

# ప్రమాద వేళ చైర్మన్ మానవీయ స్పందన

## – బైక్ ప్రమాద బాధితుడికి స్వయంగా సాయం చేసిన టీజీఎంఎఫ్సీ చైర్మన్ ఓబేదుల్ల కొత్వాల్





**మహబూబ్‌నగర్ డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జడ్చర్లలో జరిగిన కార్యక్రమాల ముగింపు అనంతరం మహ బూబ్‌నగర్ వైపు ప్రయాణిస్తున్న తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్ల కొత్వాల్ మానవత్వానికి సజీవ ఉదాహరణగా నిలిచారు. జడ్చర్ల%–%మహబూబ్‌నగర్ ప్రధాన రహదారిపై ఒక వ్యక్తి బైక్ ప్రమాదానికి గురై రోడ్డుపై పడివుండటాన్ని గమనించిన ఆయన, క్షణం ఆలస్యం చేయకుండా తన వాహనాన్ని ఆపారు.వాహనాల రద్దీతో ప్రమాదం మరింత పెరిగే పరిస్థితిని గుర్తించిన కొత్వాల్ స్వయంగా రహదారిపైకి దిగారు. ట్రాఫిక్‌ను పక్కకు మళ్లిస్తూ, బాధితుడికి మరింత హాని కలగకుండా భద్రత కల్పించారు. అనంతరం గాయపడిన వ్యక్తిని రోడ్డు పక్కకు తీసుకెళ్లి, ధైర్యం చెబుతూ పరిస్థితిని తెలుసుకున్నారు. అదృష్టవశాత్తూ స్వల్ప గాయాలతో బయటపడిన బాధితుడిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించేలా తక్షణమే ఏర్పాట్లు చేయించారు.ఉన్నత హోదాలో ఉండి కూడా అధికార ఆడంబరాలకు దూరంగా, ఒక సాధారణ పౌరుడిలా రోడ్డుపై నిలబడి ప్రాణాపాయం నుంచి మరో వ్యక్తిని కాపాడిన కొత్వాల్ చర్య ప్రజల్లో మనసును తాకే స్పందనను రేకెత్తించింది. ఈ సంఘటన, పదవులకన్నా ముందు మానవత్వమే ముఖ్యమని చాటిచెప్పిన ఘటనగా స్థానికంగా విస్తృత ప్రశంసలు అందుకుంటోంది.

## విద్యే పేదరిక నిర్మూలనకు అసలైన ఆయుధం

### – జడ్చర్ల జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు ఉత్సవంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ పిలుపు

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ జడ్చర్లలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, చదువు–క్రీడలు రెండింటినీ సమతుల్యంగా అభ్యసిస్తేనే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమని తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలని సూచించిన కొత్వాల్, పేదరికాన్ని జయించడానికి విద్యే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొంటూ, డైట్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను గణనీయంగా పెంచడం ద్వారా గురుకుల విద్యార్థులకు మరింత మేలు జరుగుతోందన్నారు.గురుకుల పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి వసతులు కల్పిస్తున్నామని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతాధికారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మైనారిటీ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యలు అభ్యసించేందుకు ప్రభుత్వం అందిస్తున్న 20 లక్షల రూపాయల ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.క్రీడల్లో గెలుపోటములకన్నా భాగస్వామ్యమే ముఖ్యమని పేర్కొన్న కొత్వాల్, జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను, అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆర్.ఎల్.సి, పీ.టీలు, పీఈటీలను అభినందించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ అవెజ్, ప్రిన్సిపాళ్లు, కార్యక్రమ నిర్వాహకులు, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన క్రీడా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నేడు మహబూబ్‌నగర్ జిల్లాకు ఐదుగురు రాష్ట్ర మంత్రులు

### – పశు వైద్య కార్యక్రమం, ఇంట్రా డిస్ట్రిక్ట్ క్రికెట్ లీగ్ ప్రారంభం

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకట స్వామి, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఎక్సైజ్%–%పర్యాటక%–%సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, డైరీ అభివృద్ధి, యువజన మరియు క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సోమ వారం మహబూబ్‌నగర్ జిల్లాకు రానున్నారు.మంత్రులు హెలికాప్టర్ ద్వారా బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి మధ్యాహ్నం ఒంటి గంటకు బయలుదేరి, మధ్యాహ్నం 1.50 గంటలకు మహబూబ్‌నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.అనంతరం జిల్లా కేంద్రంలోని అప్పనపల్లి గ్రామంలో మధ్యాహ్నం 2 గంటలకు మేకలు, గొర్రెలకు నత్తల నివారణ మందులు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పశు వుల ఆరోగ్యం పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మరింత బలోపేతం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.తదుపరి మధ్యాహ్నం 2.30 గంటలకు పిల్లల మర్రి రోడ్డులోని ఎం డి సీ ఏ క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న జి. వెంకట స్వామి కాకా స్మారక ఇంట్రా డిస్ట్రిక్ట్ క్రికెట్ టీ%–%20 లీగ్ పోటీల ప్రారంభ కార్యక్రమంలో మంత్రులు పాల్గొననున్నారు.కార్యక్రమాలు ముగించుకుని మధ్యాహ్నం 3 గంటలకు మహబూబ్‌నగర్ నుంచి బయలుదేరి, సాయంత్రం 3.45 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు.1

# అమ్మాయిపల్లిలో నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం నేడు

### సర్పంచ్‌గా కవిత ప్రభంజన్ గౌడ్

### ఉప సర్పంచ్‌గా ఆరెపల్లి మాధవి మాధవరెడ్డి



**చిన్నంబావి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ సహా పాలకవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం సోమవారం (డిసెంబర్ 22) ఉదయం 10 గంటలకు గ్రామంలో అధికారుల సమక్షంలో నిర్వహించనున్నారు.
ఈ నెల 17న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకుని కవిత ప్రభంజన్ గౌడ్‌ను సర్పంచ్‌గా, ఆరెపల్లి మాధవి మాధవరెడ్డిని ఉప సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. అదేవిధంగా వార్డు సభ్యులను కూడా ఘన విజయం వరించింది.తమపై విశ్వాసం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, యువకులకు నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌లు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలకవర్గాన్ని ఆశీర్వదించాలని వారు కోరారు.